తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
09 అక్టోబర్ 2025
పేజీలు : 8

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చౌటుప్పల్ అక్టోబర్ 8 ( జనంసాక్షి)**



అప్రమత్తంగా ఉంటే అగ్ని ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చునని అగ్ని మాపక స్టేషన్ ఆఫీసర్ శివాజీ అన్నారు. బుధవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రం లోని ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధా జూనియర్ కళాశాలలో అగ్నిమాపక అధికారులు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాటి నివారణ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ శివాజీ, పాండు జమిందార్, భాగ్య నాయక్, నరేష్, నరసింహ, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



- మధిరలో ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై సూచనలు
- శిక్షణకు హాజరు కానివారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు
- మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం

వార్తా మెయిన్ పేజీలో



## అక్రమ బాణాసంచా స్థావరాలపై టాస్క్ ఫోర్స్, పోలీసుల సంయుక్త దాడులు

**భద్రాచలం అక్టోబర్ 08 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- దీపావళి టపాసుల అక్రమ నిల్వలపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా టాస్క్ఫోర్స్, భద్రాచలం పోలీసులు సంయుక్తంగా దాడులను నిర్వహించారు. భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ, ఇండస్ట్రియల్, గ్యాస్ గౌడన్ ఏరియాలలో జనావాస ప్రాంతాలలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా బాణాసంచా నిల్వ ఉంచిన నలుగురు వ్యక్తులపై భద్రాచలం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. సుమారుగా పది లక్షల రూపాయల విలువ గల దీపావళి టపాసులను స్వాదీనం చేసుకున్నారు. ఎవరైనా అనుమతులు లేకుండా, నియమ నిబంధనలను పాటించకుండా దీపావళి టపాసులను అక్రమంగా నిల్వ ఉంచితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాచలం సీఐ నాగరాజు తెలిపారు. ఈ విధంగా నివాస ప్రాంతాలలో ఉంచిన నిల్వల వలన గతంలో చాలా చోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ప్రజాహితార్థం ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఈ విధంగా టపాసులను అక్రమంగా నిల్వ ఉంచినట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 నకు గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, సీఐ నాగరాజు కోరారు. ఈ దాడులలో ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### బ్యాంకు లింకేజీ జిల్లా మేనేజర్ సోమయ్య





**మాద్గులపల్లి అక్టోబర్ 8 (జనంసాక్షి):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధరను అందించేందుకు ఐకెపీ.ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డి ఆర్ డి ఏ బ్యాంకు లింకేజీ జిల్లా మేనేజర్ సోమయ్య అన్నారు.. బుధవారం మాద్గులపల్లి మండలంలోని గుర్రప్పగూడెం, ఆగామోత్కుర్ , చిరుమర్తి, పాములపాడు, గ్రామాలలో ఐకెపి ల ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం మధుసూదన్ తో కలిసి ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.. ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి గాను వరి ఎ గ్రేడ్ రకానికి క్వింటాలు కి రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369, కనీస మద్దతు ధర నిర్ణయిం చడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సహకంగా క్వింటాల్ కి రూ 500 లు బోనస్ ప్రకటించడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు కనీస మద్దతు ధరను పొందాలంటే తప్పనిసరిగా నాణ్యత ప్రమాణలను పాటించాలని తేమ శాతం 17 శాతం ఉండే విధంగా ధాన్యంలో తాలులేకుండా చూసుకోవాలని ఆయన సూచించారు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు నిర్వహించే హమాలీలకు క్వింటాలుకు 45 రూపాయలు చెల్లించడం జరుగుతుందని , బస్తాకు 40 కేజీల 700 గ్రాములుధాన్యం మాత్రమే తూకం వేయాలని సూచించారు. ధాన్యం కొనుగో లు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వచ్చిన ప్రతి రైతు వెంటనే తమ ఆధార్ కార్డు ,వ్యవసాయ భూమి పట్టేదార్ పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ పుస్తకం, జిరాక్సులను తప్పనిసరి నిర్వహకులకు అందజేసి సత్వరమే బిల్లులు పొందేందుకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమం లో సిసిప్రసాద్, ఆగామోత్కూర్ సంఘబంధం అధ్యక్షురాలు పున్న అనిత బుక్ కీపర్ భూపతి రేణుక ట్యాబ్ ఆపరేటర్ భూపతి శ్రీనివాసులు, బంటు జానకమ్మ ,కుక్కముడి పద్మ, సంఘబంధం అధ్యక్షులు కార్యదర్శులు కోశాధికారులు విబికేలు ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యులతో పాటు రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపర్చుకోవాలి

### డిఆర్డిఓపిడి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి



**కనగల్, అక్టోబర్ 8 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగపర్చ కోవాలని డిఆర్డిఓ పిడి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి కోరారు. మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లింగాలగూడెం, పర్వతగిరి, కనగల్లు, జి యడవల్లి, కురంపల్లి, కుమ్మరి గూడెం, ఎం గౌరారం గ్రామాలలో బుధవారం ఐకెపి కేంద్రాలను సంఘ సభ్యురాలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రాలకు తెచ్చే ధాన్యమును తమ వ్యవసాయ పంట పొలాలని ఆరబెట్టుకొని తీసుకురావాలని రైతులకు సూచించారు. రైతుల వివరాలను క్రమ పద్ధతులు రిజిస్టర్లో నమోదు చేసిన వెంటనే వారి యొక్క భూమి పాసుబుక్కు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు అకౌంటు పుస్తకం జిరాక్స్ పత్రాలను తీసుకోవాలని కొనుగోలు నిర్వాహకులకు సూచించారు. ప్రతి క్వటాకు రైతుల నుంచి 45 రూపాయల హమాలి చార్జి ని నిర్వాహకులే వసూలు చేసి ఇవ్వాలన్నారు. 17 శాతం లోపు ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని తెలిపారు. గన్ని బ్యాగులను మాచర్ వచ్చిన రైతులకే అందజేసి అందుబాటులో ఉండి తూకం వేయించాలని తెలియజేశారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను కుట్టే సమయంలో దాన్యం మిగులు ఉంటే అట్టి ధన్యాన్ని నిర్వాహకులు లారీలలో పోసి మిల్లర్ల వద్ద పరుగు రాకుండా చూసుకోవలసిన బాధ్యత నిర్వాహకులపైనే ఆధారపడి ఉందని గుర్తు చేశారు. కొనుగోలులో ఎలాంటి తప్పిదాలు జరిగిన నిర్వాహకుల పైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మ, ఎంపీడీవో కే సుమలత, ఏటీఎం డి మై స్వీశ్వరరావు, సీసీలు పి ఇద్దయ్య, విజయ లక్ష్మి, ప్రభాకర్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు రాయల రాజేశ్వరి, వి బి కే లు రజిత, యమునా, కొంపెల్లి ధన లక్ష్మి, నక్క ధనమ్మ, దో టీ ధనమ్మ, పద్మ, సంఘ బంధాల అధ్యక్షులు కార్యదర్శులు, ఐకెపి నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు,

## నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీరెర్ డ్డి జన్మదిన వేడుకలు



**హాలియా అక్టోబర్ 8 జనంసాక్షి:** నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీరెర్ డ్డి జన్మదిన వేడుకలు హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. హాలియా సెంటర్లో కార్యకర్తలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తల నడుమ కేక్ కట్ పలువురు ప్రజా ప్రతినిధులు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. భారీ గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకునూరు నారాయణ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి చింతల చంద్ర రెడ్డి భాను రెడ్డి ప్రసాద్ నాయక్ పొదిలి కృష్ణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిటి ఫోలు యాదగిరి మిట్టపల్లి వాసులు వీరమళ్ళ కృష్ణయ్య చీద ళ్ళ లింగయ్య యాద ఈ ద య ఊర వేణు కొండూరు గణేష్ వివిధ గ్రామాల ప్రజాప్రతితులు తదితరులు పాల్గొన్నారు.





## డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

**చౌటుప్పల్ అక్టోబర్ 8(జనం సాక్షి)**
మున్సిపాలిటీలోని తంగడపల్లి 15వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా పాడైందని, వెంటనే మరమ్మతు చర్యలు చేపట్టాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ వెంకట్రాంరెడ్డి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు బండారు నరసింహ మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, తూర్పునూరి మల్లేశం,చికూరు ఈ దయ, చిలువేరు జంగయ్య, దాసరి ప్రకాష్, ముగుదాల రాములు, దాసరి ఉషయ్య, అంతటి విష్ణు, శ్రీరాములు,హుస్సేన్, బలికి మల్లయ్య, వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి



**మునుగోడు అక్టోబర్ 08(జనంసాక్షి):**
మునుగోడు మండల పరిధి జమస్థాన్ పల్లి గ్రామంలో గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన అందుగుల కుషాల్ కుటుంబానికి డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. బుధవారం రోజున కుషాల్ మృతదేహాన్ని సందర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతలు పెద్దలు. తదనంతరం పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పంతంగి పద్మ స్వామి,జాజుల స్వామి గౌడ్,జాజుల శంకర్,జీనుకుంట్ల ముత్యాలు,అందుగుల యాదయ్య,జాజుల రవి, తదితరులు పాల్గొన్నారు.

### పొన్నం ప్రభాకర్ పై మండిపడ్డ గుర్రంపోడు దళిత సంఘం నాయకులు

**గుర్రంపోడు: అక్టోబర్ 08 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండలం కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ గుర్రంపోడు మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో అన్నారు. ఆయన మాట్లాడుతూ మాదిగలు అంటే అంత చులకన భావం ఉండడం ఎంతవరకు సమంజసమని పొన్నం ప్రభాకరు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పోలేని శ్రీనివాస్ మాదిగ, విహెచ్ పిఎస్ జిల్లా కన్వీనర్ కొమ్ము హరికుమార్ మాదిగ, బొంగరాల శ్రీనివాస్ మాదిగ, పోలేని నరసింహ మాదిగ, దున్న ఈదయ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి పొన్నం క్షమాపణలు చెప్పాలి

- ○సాంఘీక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ○ చౌటుప్పల్ పట్టణంలో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం
- ○ అడ్లూరి పై ఈగ వాలిన మాదిగలు సహించరు - బోయ లింగస్వామి మాదిగ
- ○ ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి

**చౌటుప్పల్ అక్టోబర్ 8(జనంసాక్షి):**
పట్టణం లో ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక మీడియా సమావేశ కార్యక్రమంలో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపి దిష్టిబొమ్మ దహనం ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ ను అవమానించిన పొన్నం ప్రభాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాదిగలు అందరు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారి పిలుపు మేరకు తీవ్రంగా ఉద్యమాన్ని మలచి ఆందోళనలు చెపట్టి పొన్నం ప్రభాకర్ కు మాదిగ ల ఉద్యమ రుచి చూపిస్తామని మంత్రి పదవి భర్తరాఫ్ చేసేదాకా పోరాటం చేస్తామని అన్నారు. సాటి దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి పై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేస్తే పొన్నం ప్రభాకర్ పక్కనే




కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్ పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడంవిడ్డూరమని దళిత మంత్రి గా మిమ్మల్ని చూసి దళితులు నివ్వేర పోతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం లో దళిత జాతీ ఆత్మగౌరవ పథాకగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు, తూర్పింటి యాదయ్య, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, ఎర్ర అర్జున్, ఎర్ర విగ్నేష్ , బోయ కిరణ్ కుమార్ పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకముగా కలిసిన ఉద్యోగులు

**తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ & (టీజీ ఆర్ఎస్ ఏ) తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంఘ నాయకులు ,రాష్ట్ర అధ్యక్షులు బ్రాణాల రామిరెడ్డి నాయకత్వంలో టి జిటిపి జిల్లా జిల్లా అధ్యక్షులు పి .రవికుమార్ టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి**



**భువనగిరి అక్టోబర్ 8 (జనంసాక్షి)**
తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్ మరియు (టీజీ ఆర్ఎస్ ఏ) తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సంఘ నాయకులు ,రాష్ట్ర అధ్యక్షులు బాణాల రామిరెడ్డి నాయకత్వంలో టి జిటిపి జిల్లా జిల్లా అధ్యక్షులు పి .రవికుమార్ ఆధ్వర్యంలో టిజిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి గార్ల పర్యవేక్షణలో శ్జిల్లా కలెక్టర్ ని మరియు జాయింట్ కలెక్టర్ వీరారెడ్డిని డిఆర్ఓ జయమ్మ ని దసరా పండగ శుభాకాంక్షలు తెలిపి మర్యాదపూర్వకముగా కలిసి ఉద్యోగుల సమస్యల గురించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని తెలియజేశారు. రెవిన్యూ అధ్యక్షులు, ఉద్యోగస్తులు అందరూ ఇట్టి విషయంలో సంతోషం వ్యక్తం జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు రాధా మేడం మరియు రాష్ట్ర టీ జి ఆర్ఎస్ అధ్యక్షులు బాణాల రామిరెడ్డి, తెలంగాణ తహసిల్దార్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పి రవికుమార్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ హరికృష్ణ మరియు జిల్లా టీఆర్ఎస్ ఏ అధ్యక్షులు శ్రీ కె వెంకటరెడ్డి ,సెక్రటరీ పల్లవి మరియు ఆర్ డి ఓ కృష్ణా రెడ్డి మరియు శేఖర్ రెడ్డి ఎస్డిసి జగన్నాథ రావు తహసిల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి ,లాల్ బహుదూర్ శాస్త్రి ,హరికృష్ణ, వీరబాయి, జ్యోతి ,నాగ దివ్య, అనిత ,గణేష్ ,ఆంజనేయులు, దశరథ ,బ్రహ్మయ్య, జల కుమారి, మరియు రాష్ట్ర సంఘ నాయకులు సుధాకర్ రావు గారు మల్లికార్జున రావు, హరికృష్ణ, లోకేందర్ రెడ్డి రామారావు ,పూర్ణచందర్ ,ఎస్పి రమేష్ ,నరసింహ, డిప్యూటీ తహదారులు కళ్యాణ్, సురేష్ , విజయలక్ష్మి, ,సిరాజ్, ప్రణయ్, జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది జాఫర్, ప్రణయ్, సురేష్ ,పరశురాం, సాయి కృష్ణారెడ్డి ,అనుష ,హారిక, కృష్ణవంశీ తదితరులు పాల్గొన్నారు.